### ఆదాల, మేకపాటి సస్పెన్షన్ రద్దు కోసం...

# ముఖ్యమంత్రి వద్దకు ఎమ్మెల్యేల రాయబారం!

**సాఫ్ట్ టార్గెట్‌గా ఎంచి ఆదాల, మేకపాటిలను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. వీరిద్దరూ వృత్తిరీత్యా కాంట్రాక్టర్లు. ప్రభుత్వంతో నిత్యం ఏదో ఒక పని వుండి తీరుతుంది. వందలాది కోట్ల రూపాయల ఆస్తిపాస్తుల లావాదేవీలు వుంటాయి. అందువల్ల సాధారణ రాజకీయవాదుల వలె తోక తొక్కిన తాచుల మాదిరి తిరగబడలేరన్న నమ్మకం ముఖ్యమంత్రికి ప్రగాఢంగా వున్నట్లుంది.**

కాంగ్రెస్ ఎమ్మెల్యే ద్వయం ఆదాల ప్రభాకరరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి సస్పెన్షన్ వివాదం అట్లనే కొనసాగుతున్నది. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చూద్దాం, చేద్దాం అనే ధోరణితో తాత్సారం చేస్తున్నారు. శేఖరరెడ్డికి పెద్ద పట్టింపు వుండక పోవచ్చు కానీ, ఆదాల ప్రభాకరరెడ్డికి మాత్రం అత్యంత సంకటం కల్గించే నాన్పుడు వైఖరి ఇది. జిల్లా రాజకీయాలలో మొదటి నుంచి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు కోసం తాపత్రయ పడడం ప్రభాకరరెడ్డి నైజం. ఆ స్వతంత్ర పోకడ వల్లనే నేదురుమల్లి జనార్ధనరెడ్డి వద్ద ఎక్కువ కాలం సర్దుకుని వుండలేక పోయాడు. ఆనాటికి ఆనం సోదరుల ఏకైక సూత్రం నేదురుమల్లితో వైరం కొనసాగించడం


మనోవ్యధలో మేకపాటి

మాత్రమే. అందువల్లే ఆయన శిబిరం గీత దాటిన ఆదాల పట్ల ఎక్కడలేని గౌరవం ప్రదర్శించి పెద్దరికం కట్టబెట్టారు. అయితే అది అవసరం కోసం ప్రేమ తప్ప, అభిమానంతో పుట్టుకొని వచ్చింది కాదన్న నిజం గ్రహించలేని ప్రభాకరరెడ్డి బోల్తా పడిపోయాడు. సంతోషం పంచుకోవడానికి సంపద నంజుకోవడానికి దగ్గర చేరువారు స్నేహితులు కారు. ఆపదలో చిక్కినప్పుడు ఆప్యాయత ప్రదర్శించే వారే నిజమైన మిత్రులు. ఈ నిజం ఇప్పుడైనా గ్రహింపుకు వచ్చిందో లేదో ఆయనకు.

మొత్తం మీద రాజకీయంగా కాక వ్యక్తిగత ప్రతిష్ఠ రీత్యా కూడా తీవ్రమైన వత్తిడికి లోనవుతున్నాడు ప్రభాకరరెడ్డి. నలిగి పోతున్నాడు. ఆయన స్థానంలో ఎవరున్నా ఈ ఇబ్బంది తప్పదు. స్థానిక సంస్థల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సివి శేషారెడ్డి పట్ల తాను ప్రదర్శించిన అకారణ వ్యతిరేకత, వైర భావం ఇంత దూరం తెస్తుందని వూహించి వుండక పోవచ్చు. అసలు శేషారెడ్డి ఓటమిని పిసిసి కాని, ముఖ్యమంత్రి కాని ఇంతగా పట్టించుకోవడం విచిత్రమైన విషయం. శేషారెడ్డి మీద వారికి అంత ప్రేమ అంటే నమ్మడానికి చెవిలో పువ్వులు తప్పనిసరి. ఈ కుంటి సాకుతో రాష్ట్రం మొత్తం మీద అసమ్మతీయులకు ఒక హెచ్చరిక జారీ చేయడం ముఖ్యమంత్రి ఆంతర్యం అని భావించాలి. సాఫ్ట్ టార్గెట్ అంటారే, అట్లా ఎంచుకొన్నట్లున్నారు ఈ ఇద్దరు ఎమ్మెల్యేలను. వీరిద్దరూ వృత్తిరీత్యా కాంట్రాక్టర్లు. ప్రభుత్వంతో నిత్యం ఏదో ఒక పని వుండి తీరుతుంది. వందలాది కోట్ల రూపాయల ఆస్తి పాస్తుల లావాదేవీలు వుంటాయి. అందువల్ల సాధారణ రాజకీయ వాదుల వలె తోక తొక్కిన తాచుల మాదిరి తిరగబడలేరన్న నమ్మకం ముఖ్యమంత్రికి ప్రగాఢంగా వుండి వుండాలి. కేవలం రాజకీయం వృత్తిగా బతికే అసమ్మతి వాదుల జోలికి వెళితే రోజూ పత్రికల్లో విమర్శలు, లేని పోని చికాకులు వుంటాయి కాబట్టి వీరి భుజాల మీద తుపాకి ఆనించి వారిని బెదరించ చూస్తున్నారు పిసిసి అధిపతులు. ఒట్టి షోకాజ్ నోటీసు జారీకే షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరరావు ఎంత ఆగం చేస్తున్నది చూస్తూనే వున్నాం కదా. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన ప్రభాకరరెడ్డి ఈనాటి వరకు ఒక్క ఓటి మాట మాట్లాడలేదు. మౌనంగా మనోవ్యథ అనుభవిస్తున్నాడు. ఆ దృష్టితో చూసినప్పుడు ముఖ్యమంత్రి వ్యూహం ఫలించినట్లే లెక్క కదా? ఈ సస్పెన్షన్లను ఉపసంహరించడానికి కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, ఒంగోలు ఎమ్పీ మాగుంట శ్రీనివాసులురెడ్డి హస్తినాపురిలో భూమ్యాకాశాలు ఏకం చేసినా ఫలించక పోవడానికి కూడా కారణం అదే. పనబాక లక్ష్మి ఎందువల్లనో ఈ అంశాన్ని తన స్వంత ప్రతిష్ఠగా పరిగణిస్తున్నారు. సాధారణంగా ఇటువంటి సందర్భాలలో వంటికి వంటాముదం పూసుకొని పట్టుకో చూస్తే జారిపోతాడనే పేరున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కూడా పట్టుబట్టి మరీ అందరి వద్దకు తిప్పుతున్నారామె. సోనియా గాంధీ నుంచి కెవిపి రామచంద్రరావు వరకు అందరి వద్దకు రాయబారాలు నడిపారు. అయితే అసలు బిస ముఖ్యమంత్రి వద్ద పెట్టుకుని ఎక్కడెక్కడో తిరగడం వృథా అని ఇప్పుడు అర్థమౌతున్నది. సోనియాగాంధీ చెప్పినా వినే పరిస్థితిలో లేరు వైఎస్ రాజశేఖరరెడ్డి. నిజానికి ఢిల్లీ పెద్దలెవ్వరూ ఆయనకు మాట చెప్పే పరిస్థితుల్లో కూడా లేరు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలలో నూటికి తొంభై మందిని నెల జీతాగాళ్ల వలె పోషిస్తున్నారాయన. మాజీ మహరాజు పదేళ్ల పాటు ముఖ్యమంత్రిత్వం నెరపిన వాడు అయిన దిగ్విజయ్‌సింగ్ కూడా ముఖ్యమంత్రి ఇచ్చే కానుకలతో గులాం గిరి చేస్తున్నాడంటే ఇక తతిమా వారి సంగతి చెప్పేదేముంది? అందువల్లనే పనబాక లక్ష్మి, మాగుంట శ్రీనివాసుల రెడ్డిలతో పాటు అంతకంటే సీనియర్లయిన ఎమ్పీలు కూడా ఢిల్లీ ధివానంలో వినతులిచ్చినా ఫలితం రావడం లేదు.

ఇంతకు ఈ మొత్తం వ్యవహారంలో జిల్లా కాంగ్రెస్ వాదుల ప్రమేయం, పాత్ర ఎటువంటివి అన్నది ప్రశ్న. నేదురుమల్లి జనార్ధనరెడ్డి విషయం స్పష్టం; సస్పెన్స్ చేయించింది ఆయన కాకపోయిన చేసిన నిర్ణయం పట్ల సంతోషపడి తీరుతారు. స్థానిక సంస్థల నియోజకవర్గంలో శాసనమండలి అభ్యర్థిగా ఓడిపోయిన సివి శేషారెడ్డి కంటే ఆయన అధికంగా బాధపడ్డారు. శేషారెడ్డి ఆయనకు స్వంత మనిషి. వారిద్దరి రాజకీయ అనుబంధానికి ముప్పై అయిదేళ్లకు పైగా వయస్సుంది. మరొకప్రక్క ఆదాలతో జనార్ధనరెడ్డికి అభిమానమేమీ మిగిలి లేదు. కాంగ్రెస్‌లోకి తెచ్చింది, టిక్కెట్టు ఇచ్చింది తనే అయినా, తన అవసరాలకు ప్రభాకరరెడ్డి ఎప్పుడూ వుపయోగపడలేదన్న కినుక వుంది. అందువల్ల ఆయన ధోరణి గురించి చర్చించవలసిన అగత్యం లేదు. సస్పెన్షన్ ఎంత కాలం కొనసాగితే అంతగా సంతోషిస్తారు. అసలు దొంగలు ఆనం సోదరులే. సస్పెన్షన్‌లో వారికి పాత్ర వుంటుందని భావించలేము. కానీ ఆ వార్త వెలువడిన నాటి నుంచి ప్రభాకరరెడ్డి అంటే ఎవరో కూడా తమకు తెలియదన్నంత దూరం జరిగిపోయారు. మొగమాటానికి కూడా పరామర్శ లేదు; పలకరింపు లేదు. ఏమి మాట్లాడితే ఏమి తప్పో, ముఖ్యమంత్రి ఎట్లా అర్థం చేసుకొంటాడో అన్న భయంతో అతి జాగ్రత్త పాటించారు వారిద్దరు. సస్పెన్షన్ ఉపసంహరణకు ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్లే సాహసం వారికి లేదు.

జిల్లాలోని తతిమా ఎమ్మెల్యేలు మాత్రం ప్రభాకరరెడ్డి పట్ల సానుభూతితో వున్నారు. వారికి ఇప్పుడు ఆనం వారి జోరుకు స్పీడ్ బ్రేకర్ వేయగల్గిన నాయకుడొకడు కావాలి. జనా


వత్తిడిలో ప్రభాకరరెడ్డి

ర్ధనరెడ్డి, రాజ్యలక్ష్మమ్మ ఆ పనికి సుముఖంగా లేరు. మూడేళ్లపాటు తనకెదురైన చేదు అనుభవాలను మర్చిపోగల్గడం వారి పెద్ద మనిషి తత్వానికి సంకేతం. అయితే తతిమా ఎమ్మెల్యేలకు అంత విశాల మానసం లేదు. ఆనం వారికి ముక్కుతాడు వేసి నిలిపి పట్టకపోతే, తమ నియోజకవర్గాలలో కూడా సమస్యలు కొని తెస్తారని సందేహిస్తున్నారు. ఆ పగ్గాలు పట్టుకునే సమర్థత ప్రభాకరరెడ్డికి మాత్రమే వుందన్న భావనతో, దాదాపుగా అందరూ ఎమ్మెల్యేలు సస్పెన్షన్ ఉపసంహరణ కోసం ముఖ్యమంత్రి వద్దకు రాయబారం నడపడానికి సిద్ధమౌతున్నారు. ఆ వత్తిడితోనైనా ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి సిద్ధపడతాడేమో వేచి చూద్దాం.



## అక్రమ ఇసుక రవాణా కేంద్రంగా జొన్నవాడ

లంచాల గడ్డిమేసే అధికారులకు బహిరంగంగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా కనపడడం లేదంటే వారు ఎంతగా లంచాల మత్తులో జోగుతున్నారో అర్థం చేసుకోవచ్చు. జొన్నవాడ ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక అక్రమ తరలింపు అడ్డూ అదుపు లేకుండా సాగుతోంది. సాధారణంగా

### పట్టించుకోని అధికారులు!

ఇసుక టెండర్ల సమయంలో అధికారులు, కాంట్రాక్టర్‌కి కొన్ని మార్గదర్శకాలిస్తారు. ఆయా కాంట్రాక్టర్లు ఈ నిబంధనలకు లోబడి ఇసుకను తీసుకోవాల్సి వుంటుంది. జొన్నవాడ రేవులో అసలు టెండరుదారుడు శివకుమార్. కాని ఆయన నిబంధనలకు తిలోదకాలిచ్చి దువ్వూరు వెంకటసుబ్బయ్య, జితేంద్రలకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చేశాడు. ఇసుకను పెద్ద ఎత్తున అక్రమ రవాణా

తొరవ 14వ పేజీలో



నెల్లూరు జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ మంత్రి రామనారాయణరెడ్డి. ప్రక్కన మహిళా మంత్రి రాజ్యలక్ష్మమ్మ, ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రవిచంద్ర.

## ధార్మిక చింతనలో ఉదయగిరి నేతలు

నిత్యం రాజకీయాల్లో తలమునకలై వుండే ఉదయగిరి నేతలు ఇప్పుడు దైవ కార్యక్రమాల్లో మునిగి తేలుతున్నారు. నియోజక వర్గంలో వివిధ దేవాలయాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రజల్లో ధార్మిక చింతన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో నియోజక వర్గంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తున్నది. శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీమంత్రి మాదాల జానకిరాంలు తమ ఇష్టదైవాల కోసం భారీగా ఖర్చుపెట్టి ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు పెంపొందిస్తున్నారు. ఉదయగిరి నియోజక వర్గంలో ప్రసిద్ధిగాంచింది వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వెలసిన శ్రీగుహమల్లేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయం. ఇక్కడి బ్రహ్మోత్సవాలకు మేకపాటి

### ప్రజల్లో ఒకింత ఆశ్చర్యం

చంద్రశేఖర్‌రెడ్డి సోదరులు రెండు లక్షల రూపాయల వ్యయంతో కళ్యాణోత్సవాన్ని జరిపిస్తున్నారు. దీనితో పాటు ఉదయగిరిలో కోటి రూపాయలతో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయ్యప్ప భక్తుడైన మాజీ మంత్రి మాదాల జానకిరాం ఇదివరకే ఉదయగిరి దుర్గంపై అయ్యప్ప దేవాలయాన్ని నిర్మించడం జరిగింది. ఇటీవల కాలంలో సుప్రసిద్ధమైన నర్రవాడ వెంగమాంబ దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నారు. మాదాలకు రాజకీయ ప్రత్యర్థి తుమ్మల వెంగయ్య కూడా నర్రవాడ వెంగమాంబ దేవాలయం ధర్మకర్త హోదాతో దైవిక కార్యక్రమాలు నిర్వహిస్తూ తన వంతు పాత్ర పోషిస్తున్నారు. రాజకీయంగా అనునిత్యం ఒకరిపై మరొకరు కత్తులు దూసుకొనే నేతలు దైవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆధ్యాత్మికత పెంపొందించడం చూసి ప్రజలు ఆశ్చర్య పోతున్నారు.

## నేత కార్మికుల వెతలు వర్ణనాతీతం

దేశంలో కీలకమైన పరిశ్రమలో ఒకటి చేనేత పరిశ్రమ. అటువంటి పరిశ్రమలో నేత పనితో జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులు మాత్రం ప్రభుత్వ పథకాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. వెంకటగిరి ప్రాంతంలోని చేనేత కార్మికులు దీనావస్థ దీనికి నిదర్శనం. జిల్లాలో 52 చేనేత సొసై


### వీరికి దిక్కెవరు?

టీలు వుండగా వెంకటగిరి నియోజకవర్గంలోనే ఇరవై రెండు సొసైటీలున్నాయి. ఇరవై సంవత్సరాల క్రితం 164 సొసైటీలుండగా ఇప్పుడు కేవలం 52 సొసైటీలు మాత్రమే వున్నాయి. చేనేత సొసైటీలు నడవక పోయినా అధికారులు లెక్కల్లో మాత్రం అన్ని సొసైటీలు నడుస్తున్నట్లే చూపుతున్నారు. చేనేత కార్మికులకు మాత్రం సొసైటీల నుంచి ఒనగూరేదేమీ లేదు. ఇలాంటి పరిస్థి

తొరవ 14వ పేజీలో



నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ జిల్లా కన్వీనర్ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.



నెల్లూరులో జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ పునరంకిత సభలో మంత్రులు రామనారాయణ, రాజ్యలక్ష్మమ్మలతో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి.

## ఆత్మకూరు ధర్మసత్రం ఆస్తుల స్వాహా!

పేదలకు, బాటసారులకు అనువుగా వుంటుందన్న ఉద్దేశ్యంతో ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కొలగాని రామయ్య ధర్మసత్రం నేడు ఆక్రమణలతో దుర్వినియోగం అవుతోంది. ఖాళీ స్థలంలో నిరుపేదలు పాగా వేయగా, సత్రం కోసం నిర్మించిన భూముల్లో బడాబాబులు సెటిలయ్యారు. 1870లో కొలగాని రామయ్య ధర్మసత్రాన్ని నిర్మించారు. ధర్మసత్రానికి ఆనాడు కేటాయించిన 2.65 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి విలువ నేడు మూడు కోట్ల రూపాయలయ్యింది. రామయ్య మరణించిన తర్వాత 1899లో ప్రక్క గ్రామాల వారితో ట్రస్టు ఏర్పాటయ్యింది. 1925లో తాలూకా బోర్డు రద్దయిన పిదప జిల్లా బోర్డుకు, 1949లో పంచాయతీకి దీనిపై పెత్తనం వచ్చింది. అప్పటి నుంచి ధర్మసత్రంపై బడాబాబుల కన్ను పడింది. ఎలాగైనా దీనిని స్వాధీనం చేసుకోవాలని కొందరు ప్రయత్నాలు చేశారు. 1968లో దీనిపై కొందరు వ్యక్తులు కోర్టులో వాజ్యం వేయగా అప్పటి మేజిస్ట్రేట్ బాటసారుల సౌకర్యం కోసమే దీనిని వినియోగించాలని తీర్పు ఇవ్వడం జరిగింది. 1996 నుంచి ఈ ధర్మసత్రం ఎండోమెంటు పరిధిలోకి వెళ్లింది. ఇన్ని మలుపులు తిరిగిన ఈ ధర్మసత్రాన్ని ఎలాగైనా

తొరవ 14వ పేజీలో

## వెంకటగిరిలో టెక్స్‌టైల్ పార్క్ ఎప్పుడు?

వెంకటగిరిలో టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం ఎప్పుడు జరుగుతుందో తెలియదు కాని, దాని కోసం కేటాయించిన భూమిని స్వాధీన పరుచుకోవాలని కొందరు ప్రయత్నిస్తుండడంతో గందరగోళం నెలకొని వుంది. వెంకటగిరి సమీపంలో ఈ పార్కు కోసం 50 ఎకరాలు కేటాయించారు. ఇప్పుడు కొందరు రైతులు ఆ భూమిని ఎంతో కాలంగా సాగు చేసుకొంటున్నామని, తమకు పూర్తి హక్కు వుందంటూ తిరగబడుతుండడంతో ప్రభుత్వ భూమి వివాదాల్లో ఇరుక్కొంది. ఏప్రిల్ 27న సర్వే చేసి 50 ఎకరాల్లోనూ రాళ్లను నాటారు. అయితే నాటిన రాళ్లను రాత్రికి రాత్రే పీకేశారు. దీనిపై చేనేత శాఖ జిల్లా ఎడి జగజ్జీవన్ సర్వే రాళ్ల మాయం కావడంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంకటగిరిలో టెక్స్‌టైల్ పార్కు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ కోరిక. స్వార్థపరుల కుత్సిత చేష్టల మూలంగా ఈ ఆశయం వెనుక పడుతోంది. టెక్స్‌టైల్ పార్కు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి అయ్యేలా మంత్రి చర్యలు తీసుకోవాల్సి వుంది.



నెల్లూరు కొండాయపాలెం గేటు వద్ద గల బిసి బాలుర హాస్టల్‌లో అత్యాధునిక సౌకర్యాలు కల్పించినందుకుగాను ఆ హాస్టల్‌కు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి బిసి బాలుర హాస్టల్‌గా పేరు మార్చి దాత ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న పంచాయతీ మంత్రి రామనారాయణరెడ్డి, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి.

## అవినీతిమల్లుని సస్పెన్షన్!

నందిని పంది, పందిని నందిగా

తొరవ 14వ పేజీలో



**577 / 600**

S. Vinodh Kumar
H.T.No.0516243

# విజయభేరి మ్రోగించిన రత్నాలు

## 53 మంది విద్యార్థులు 550 కు పైగా మార్కులు
## 253 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు

| Marks | Name | H.T.No. |
|---|---|---|
| 572/600 | M.S. VIJAY KUMAR | 0516181 |
| 571/600 | T.D. KARTHIK | 0516260 |
| 571/600 | CH. SINDHU | 0516207 |
| 570/600 | S. HARI CHANDANA | 0516609 |
| 568 | B. SUNEESHA | 0512299 |
| 568 | P.V. KRISHNA KANTH | 0516608 |
| 568 | P.B. RUKHIYA | 0516359 |
| 567 | K. SAMATA | 0510680 |
| 566 | M.V.S. MADHURI | 0510518 |
| 566 | V. ANUDEEP | 05112507 |
| 565 | M. ABHIGNA | 0516626 |
| 565 | P. BINDU PRASUNA | 0510748 |
| 565 | M. VASANTHI | 0509925 |
| 563 | O. HARISH | 0516450 |
| 562 | A. PRAVEEN | 0516489 |
| 561 | K. DENESH SINGH | 0510418 |
| 561 | C. KAPIL KARTHIK | 0516256 |
| 561 | Y. DIVISHA REDDY | 0513989 |
| 559 | N. BHARGAV TEJA | 0510676 |
| 559 | SA. SALMON | 0516587 |
| 559 | A.V. REDDY | 0516384 |
| 559 | S. ADITHYA | 0516337 |
| 559 | D. ASWIN REDDY | 0516173 |
| 558 | P. GOWTHAM | 0516601 |
| 558 | M. RAGHAVA | 0516373 |
| 558 | M. SAI VINAY | 0516385 |
| 558 | M. HARISH | 0516340 |
| 556 | B. NOMIKA | 0516388 |
| 556 | AMIRUNISA | 0509775 |
| 555 | M. GOWTHAM | 0516646 |
| 555 | CH. PRANUSHA | 0516361 |
| 554 | P. NIRUPA | 0516576 |
| 554 | P. RESHMA | 0511346 |
| 553 | S. SAHIL JAIN | 0511121 |
| 553 | T. PREM SAI | 0516290 |
| 553 | P.L. PANUSHA | 0516344 |
| 552 | M. SASI KIRAN | 05114013 |
| 552 | G.V. CHARAN | 0516261 |
| 552 | B. GAYATRI | 0516505 |
| 551 | K. RAHUL | 0512447 |
| 551 | Y. NIKILESH | 0516183 |
| 551 | V. SREEJA | 0516479 |
| 551 | BHANUPRAKASH | 0516541 |
| 551 | M. SURENDRA | 0516566 |
| 551 | J. SUVARDHAN | 0512273 |
| 550 | P.V.S. KOUSHIK | 0516270 |
| 550 | M. SANJANA | 0516456 |
| 550 | B. PRANAVI | 0516493 |
| 550 | S.K. ARFAAZ | 0509899 |
| 550 | BHARADWAJ | 0516348 |
| 550 | B. SASIKUMAR | 0509845 |

## 2006-07 విద్యా సంవత్సరం 7వ తరగతి పరీక్షా ఫలితాలలో విజయం సాధించిన మా విద్యార్థినీ, విద్యార్థులు

| Marks | Name | H.T. No. |
|---|---|---|
| 584 | S.D. HUZAIFA AHAMED | 44446 |
| 581 | G. MANOJ KUMAR | 44454 |
| 579 | N.S. BANU PRAKASH | 44472 |
| 574 | K. SAI MADHURI | 44401 |
| 566 | B.V. BHARATH | 44503 |
| 565 | M.V. PUSHPAK TEJA | 44509 |
| 564 | Y.D. BHAVANA | 44368 |
| 563 | P.V. SAI SRIKAR | 44511 |
| 563 | P. AKHILA | 28552 |
| 562 | K. AKHIL | 44432 |
| 562 | B.S. SRAVAN | 44477 |
| 561 | Ch.V. GOPI KRISHNA | 44504 |
| 560 | N. SAI KRISHNA | 28608 |

పరీక్షకు హాజరైనవారు - 285 | 550 పైగా మార్కులు సాధించినవారు - 27 | 500 పైగా మార్కులు సాధించినవారు - 165

# రత్నం హైస్కూల్స్
## నెల్లూరు

RATNAM HIGH SCHOOL

**అడ్మిషన్లు జరుగుచున్నవి**

రెసిడెన్షియల్: పిడతాపోలూరు. ఫోన్ : 9849067407.

దే స్కూల్స్:
- సరస్వతినగర్ ఫోన్ : 9949700018
- హరనాథపురం ఫోన్ : 9246433466.
- లక్ష్మీపురం ఫోన్ : 9246433661.

# వి-శిష్ఠ పథకాల 'నారాయణ'
# పటిష్ఠ ఫలితాల నిరూపణ

## 10వ తరగతి పరీక్షా ఫలితాలలో...



571/600
Konda Chaitanya Reddy
HT No. 513264
Day School Olympiad Programme Student

| | | |
|---|---|---|
| హాజరైనవారు | - | 294 |
| ప్రథమ శ్రేణి | - | 260 |
| ద్వితీయ శ్రేణి | - | 24 |
| తృతీయ శ్రేణి | - | 2 |

**మ్యాథ్స్ ఎనాలసిస్**

| | | |
|---|---|---|
| 90కి పైగా మార్కులు | - | 144 |
| 95కి పైగా మార్కులు | - | 92 |
| 100 / 100 మార్కులు | - | 14 |

**సైన్స్ ఎనాలసిస్**

| | | |
|---|---|---|
| 90కి పైగా మార్కులు | - | 94 |
| 100 / 100 మార్కులు | - | 2 |



571/600
Mounic Abhishek K
HT No. 512510
Residential School Olympiad Programme Student



566/600
Kavya Lakshmi G
HT No. 512516



564/600
Mothi Kumari A
HT No. 512007



561/600
Pragna M
HT No. 513481



561/600
Dinakar M
HT No. 512812



| Marks | Name | HT No. |
|---|---|---|
| 558 | Lakshmi Rishitha A | 512800 |
| 557 | Sai Vinuthna Y | 513841 |
| 555 | Sindhura BVSL | 513990 |
| 555 | Sanjana Reddy D | 511929 |
| 554 | Sai Srivathsav D | 512872 |
| 554 | Sai Kiran S | 511381 |
| 554 | Amrusha C | 512248 |
| 552 | Bhavya Sree Praneetha G | 512005 |
| 549 | Venkata Mahidhar A | 513503 |
| 549 | Anvesh Reddy BR | 513044 |
| 548 | Yeswanth Raja A | 511701 |
| 547 | Vikas Reddy N | 512250 |



| Marks | Name | HT No. |
|---|---|---|
| 547 | Moulika C | 513547 |
| 546 | Chakradhar T | 511993 |
| 546 | Bhaswanth | 512792 |
| 546 | Anusree C | 512208 |
| 544 | Siva Saketh N | 512786 |
| 544 | Karthik Reddy C | 511237 |
| 544 | Monitha V | 512494 |
| 543 | Solomondas K | 511903 |
| 543 | Yasaswini D | 513803 |
| 543 | Venkata Jyotsna V | 512244 |
| 543 | Tejaswini M | 511315 |
| 542 | Lekharsh Reddy | 513505 |



| Marks | Name | HT No. |
|---|---|---|
| 542 | Bharath Kumar G | 512264 |
| 542 | Ashok Roy B | 512019 |
| 541 | Siva Jahnavi K | 513272 |
| 540 | Subbareddy R | 5132240 |
| 540 | Arun Kumar K | 511945 |
| 540 | Subrahmanyam B | 513583 |
| 540 | Pavitra D | 512450 |
| 540 | Pallavi B | 512150 |

| | |
|---|---|
| 570 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు | 2 |
| 560 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు | 6 |
| 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు | 14 |
| 540 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు | 38 |
| 500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు | 125 |

*Indian mission with global vision*

THE NARAYANA GROUP

*A School of Excellence*

# నారాయణ కాన్సెప్ట్‌స్కూల్స్
## నెల్లూరు

డే-స్కాలర్స్ క్యాంపస్ : (కో-ఎడ్యుకేషన్) మినీబైపాస్‌రోడ్, రామలింగాపురం. ఫోన్స్ : 2324936, 2302821
రెసిడెన్షియల్ క్యాంపస్ : (బాలుర) K.P.H.B. కాలని, కల్లూరుపల్లి. ఫోన్స్ : 2393413, 2393433,
(బాలికల) రామలింగాపురం. ఫోన్స్ : 2302543

A unique Jewel in Narayana's Crown

7 YEARS INTEGRATED I.I.T. + OLYMPIAD PROGRAMME


An Exclusive A/C Campus for IIT foundation.

For more details : 0 99123 43819, 0 99123 43820

# Dr. BEZAWADA GOPALA REDDY WOMEN'S ACADEMY

(A degree college for women, affiliated to S.V University. - English Medium only)

Sri Kasturidevi Vidyalayam Campus, Dargamitta, Nellore - 524003.
Ph: 0861 - 2326461, 0861 - 2321270. Cell : 93471 01780.



**A NUMERO UNO :**

- An Exclusive Private Women's College with an alluring ambience.
- A most shought after destination for women's education.
- An opportunity to secure merit scholarships.
- A safe place for women students
- Training Technical & Soft skills required by industry.
- Training for campus placement mission (CPM) by JKC
- An institution where skills latent are honed to full potential.
- A rotaract club to promote leadership dynamics.

Admissions are on...

BE THE FIRST TO GET IN

| COURSES OF STUDY | YEAR | % OF RESULTS |
|---|---|---|
| 1. Maths - Physics - Computer Science | 2000 | 96.2 |
| 2. Maths - Statistics - Computer Science | 2001 | 93.0 |
| 3. Microbiology - Zoology - Chemistry | 2002 | 88.0 |
| 4. Bio-chemistry - Microbiology - Chemistry | 2003 | 95.0 |
| 5. Bio-Technology - Zoology - Chemistry | 2004 | 95.3 |
| 6. *Bio-Technology - Chemistry | 2005 | 100.0 |
| - Computer Applications | 2006 | 96.0 |

*Introducing new combination this year.

Dr. B.G.R BECKONS TO A WORLD OF ACADEMIC EXCELLENCE

Secretary & Correspondent
SRI J.V.REDDY

President
SRI G.V.K.REDDY

Principal
SRI SANNAPAREDDY RAGHAVA REDDY

**YOUR DREAM DESTINATION :** Sri Kasturidevi Vidyalayam Campus. Nellore - 3.

# Nartaki A/c

70mm dts



## నెల్లూరు నగరానికే నాగాభరణం చలన చిత్ర జగత్తుకే సంచలనం

Nartaki A/c

70mm dts

మీ అభిమాన "నర్తకి" ఆధునిక సొగసులతో ముస్తాబైంది
రంగుల కలల్లో తేలిపోయేందుకు ప్రేక్షకులకు ఇదే మా స్వాగతం!
నెల్లూరు నగరానికి తలమానికమైన "నర్తకి" థియేటర్ అత్యాధునిక
సినీ సాంకేతిక పరిజ్ఞానంతో త్వరలో ప్రేక్షకులకు అంకితం కాబోతుంది.

ప్రేక్షకులకు సకల సౌకర్యాలు, ఆనంద పారవశ్యంతో
ముంచెత్తే హంగులను అందించనున్నాము.

- ఖరీదైన అధునాతనమైన కొత్త సీటింగ్ సౌకర్యం.
- చెన్నై, హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటిన్ సిటీలలో లేని అద్భుతమైన డిజిటల్ సౌండ్ సిస్టమ్.
- అత్యాధునికమైన 70 mm స్క్రీన్.
- అత్యంత అధునాతనంగా థియేటర్ ఎలివేషన్ మార్పు.
- ఆధునిక సిస్టంలో లైటింగ్ ఏర్పాటు.
- హైజినిక్ క్యాంటిన్, ఫాస్ట్‌ఫుడ్ స్టాల్స్
- అధునాతన టాయిలెట్స్ సౌకర్యం.


నూతన మేనేజ్‌మెంట్‌తో సర్వాంగ సుందరంగా పునర్నిర్మాణం అయిన

**నర్తకి A/C 70mm dts థియేటర్**

లాభాపేక్షలేని ఆకాంక్ష మాది

నెల్లూరు నగరానికే వన్నె తెచ్చి, గర్వకారణంగా తీర్చిదిద్దిన
నర్తకి థియేటర్‌లో సినిమా వీక్షణం,
సింహపురి ప్రేక్షకులకు మధురానుభూతులను అందించాలన్న ఆపేక్షే మా లక్ష్యం.

ప్రారంభ చిత్రం
సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన




శివాజీ సినిమా అడ్వాన్సు బుకింగ్ త్వరలో ప్రారంభం!

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.